భావన్నారాయణ ఆలయ హుండీ ఆదాయం రూ. 5.4 లక్షలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సర్పవరం భావనారాయణ స్వామి ఆలయంలో ఇఒ విజయలక్ష్మి, అడబాల ఆధ్వర్యంలో సోమవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఆరు నెలల కాలానికి రూ.5,40,000 వచ్చిందని ఆలయ ఇఒ విజయలక్ష్మి తెలిపారు. వచ్చి ఆదాయాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో కలిసి బ్యాంకులో జమ చేసినట్టు తెలిపారు.

లెక్కింపును పరిశీలిస్తున్న ఇఒ విజయలక్ష్మి

జిహెచ్ గేట్ ముందు ఆందోళన చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన

- కోర్టు ఉత్తర్వులను గౌరవించాలి

- విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో తొలగించబడిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆసుపత్రి గేట్ వద్ద సోమవారం ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా అవుట్ సోర్సింగ్ పిబిఎక్స్ ఆపరేటర్ చక్రవర్తి మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను జూన్ 1న విధుల నుండి తొలగించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కోర్టు ఉత్తర్వు లను అధికారులు గౌరవించి జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పిఎస్ రాయుడు, నాగ భూషణం, మహేష్, ఇంద్రాణి, బేబి రాణి, చంద్రకళ, భవాని, కేతా శ్రీనులతో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బాధితులు

వీరబాబుది సహజ మరణం కాదు

- న్యాయం చేయాలంటూ మృతుడి భార్య, బంధువుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నం గ్రామం కుక్కల వీరబాబు మరణం సహజ మరణం కాదని, ముగ్గురు స్నేహితులు కారణంగానే వీర బాబు చనిపోయాడని, చనిపోయిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయా లంటూ భార్య కుక్కల సూర్యావతి డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జనార్దన రావు, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షుడు పి రమేష్ మాట్లాడుతూ కుక్కల వీరబాబు ఆటో నడుపుకుంటూ తమ కుటుం బాన్ని పోషించుకుంటూ ఉండేవాడని, అలాంటిది వీరబాబు చనిపోయిన నాటినుండి తన స్నేహితుల ముగ్గురు ఇప్పటివరకు కనిపించలేదన్నారు. వీరబాబు మరణ సహజ మరణం కాదని గ్రామంలో చెప్పుకుంటున్నప్పుడు విచారణ చేయగా, ఒక పెళ్లిలో తన స్నేహితులతో కలిసి మద్యం సేవించాడని, ఆ తరువాత వీరబాబు చనిపోయాడని, వీరబాబు మరణ సహజమరణం కాదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తక్షణ అధికారులు స్పందించి వీరబాబు మరణంపై విచారణ చేయించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సంఘీభావం తెలుపుతున్న జయహో రథసారథి నాయకులు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు డ్రైవర్లు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభమైన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, యు. కొత్తపల్లి మండలం జడ్‌పిటిసి గుబ్బల తులసి కుమార్‌లు అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఏలేటి వాసు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్లో జయహో రథసారధి ఆలిండియా, ఆల్ డ్రైవర్స్ సదస్సు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, యు. కొత్తపల్లి జడ్‌పిటిసి గుబ్బల తులసికుమార్ లు మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి ప్రభుత్వం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. జయహో రథసారథి వ్యవస్థాపక అధ్యక్షులు ఏలేటి వాసు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కాకినాడలో నిర్వహిస్తున్న ఆలిండియా డ్రైవర్ల సదస్సుకు దేశవ్యాప్తంగా సుమారు 26 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కావడం గర్వకారణమన్నారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సులో చర్చించి ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించాలని, డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాగిరెడ్డి బన్నీ, కర్రి వెంకటరాజు, వివిధ రాష్ట్రాల డ్రైవర్లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ సొమ్మును బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్ నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జడ్‌పి వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు, డీఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులు హాజర య్యారు. రబీ 2020-21, ఖరీఫ్-2021లో లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీతో పాటు 2022, జులై-అక్టోబర్ మధ్య కురిసిన అధిక వర్షాలు, వరదలకు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం ఎంపీ వంగా గీత ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ, ఇన్‌పుట్ సబ్సిడీలకు సంబంధించిన మెగా చెక్‌లను జిల్లా రైతులకు అందజేశారు. అనంతరం ఎంపీ వంగా గీత మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ కింద 56,683 మంది రైతులకు రూ. 9.90 కోట్లు అందినట్లు తెలిపారు. అదే విధంగా వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన 1,960 మంది రైతుల ఖాతాల్లో రూ. 1.51 కోట్లు మేర పరిహారం జమవుతున్నట్లు వెల్లడించారు. ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, ప్రభుత్వం మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగస్వాము లవుతున్న వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, ఆర్‌బీకే సిబ్బంది, వాలంటీర్లకు ఎంపి అభినందనలు తెలియ జేశారు. సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బీవీ రమణ, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

రైతులకు మెగా చెక్కును అందజేస్తున్న ఎంపి గీత , ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి

ధాన్యం కొనుగోళ్లకు దళారుల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి -కాజులూరు

ధాన్యం కొనుగోలులో ఎప్పటికి లాగానే రైతులకు కష్టాలు తప్పడం లేదు. రైతులకు బాసటగా నిలుస్తామని ప్రభుత్వం ఎన్ని చేసినప్పటికీ ఆచరణలో ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా తయారయ్యాయి. కాజులూరు మండలంలో 23 రైతు భరోసా కేంద్రాలు ఉన్నప్పటికీ దళారులు చెప్పిన ధాన్యం మాత్రమే రైస్ మిల్లులకు చేరుతున్నప్పటికీ అక్కడ తేమ శాతం పేరుతో ధాన్యాన్ని తిరిగి పంపుతామని రైతు లని వేధిస్తున్నారు. కొంతమంది కౌలు రైతులు రైతు భరోసా కేంద్రా లకు ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించు కోవడానికి తీసుకు వెళ్తే వాహనాల సమకూర్చుకోవాలని సిబ్బంది చెప్పడంతో కౌలు రైతులకు అయోమయంలో పడుతున్నారు. ధాన్యం దళారులు కొనుగోలు చేసినట్లయితే చేస్తే రూ.1300 మాత్రమే ఇస్తామని చెప్పడంతో కౌలు రైతులకు సిబ్బంది చెప్పే కాంటాలు దళారులు చుట్టూ తిరగడానికి ఆస్కారం ఏర్పడింది. దళారుల వద్ద 75 కేజీలు ధాన్యం పెట్టే సంచులు ఉంటున్నాయని, రైతు భరోసా కేంద్రంలో కేవలం 40 కేజీలు ధాన్యం పట్టే సంచులు ఉన్నాయని, దళారుల ద్వారా రైతు భరోసా కేంద్రంలో ధాన్యం విక్రయించి నట్లయితే రూ.1450 మాత్రమే దళారులు ఇస్తున్నారని తెలిపారు. రైతు ఖాతాల్లో మద్దతు ధర పడినప్పటికీ మద్దతు ధరకు దళారులు నిర్ణయించే ధరకు వ్యత్యాసం రూ.80 తిరిగి ఇస్తేనే రబీలో పెట్టుబడులు పెడతామని దళారులు చెబుతున్నారని కౌలు రైతులు వాపోయారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కల్పిస్తూ వాహనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు, కౌలు రైతులు కోరుతున్నారు. కొన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం ట్రాక్టర్లకు ఎగుమతి చేసినప్పటికీ అనుమతులు రాకపోవడంతో 24 గంటల నుండి 48 గంటల వరకు వేచి ఉండవలసి వస్తోందని కౌలు రెతులు తెలుపు తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు ఇబ్బందులు చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ధాన్యం లోడ్ చేసిరెండు రోజులుగా నిలిచి ఉన్న ట్రాక్టర్

కాకినాడ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న అగ్రిగోల్డ్ బాధితులు

న్యాయం కోరుతూ అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసి బాధితులు అందరికీ డిపాజిట్లు చేసి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు డిమాండ్ చేశారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ ఉన్న బాధితులను న్యాయం చేయాలని రెండు రోజులపాటు నిర్వహించే ధర్నా కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎప్పటినుంచో ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానంటూ కాలం వెల్లదీస్తోందని, డిపాజిట్ దారులు ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిలావరత్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జీ లోవరత్నం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఈ ఏడాది సీఎం కప్ నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలను సోమవారం పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన రోజున సీఎం కప్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందిస్తున్నందున ప్రతి క్రీడాకారుడు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ యార్లగడ్డ జగదీష్, అంపైర్ భోగిళ్ళ మురళి మాట్లాడారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ నాయకులు యార్లగడ్డ బంగారు రాజు, తాళ్లూరి వైకుంఠం, రంగనాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న క్రీడల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా క్రీడలను హౌసింగ్ చైర్మన్ దొరబాబు ప్రారంభించగా, రాష్ట్ర అయ్యరక బిసి కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖ అధికారి వై శివరామకష్ణయ్య, ఎంపీడీవో డి శ్రీ లలిత, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజేష్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ కాకినాడ రూరల్ నియోజకవర్గస్థాయి ఏపీ సీఎం సిఎంకప్ క్రీడా పోటీలను పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో కూడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా స్పోర్ట్స్ అధారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాస్, వి.రవిరాజు, ప్రెసిడెంట్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నూకరాజు, సెక్రటరీ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా కొచ్ లు ఎస్.నారాయణరావు, షటిల్ కోచ్ అలీషా షరీఫ్, రైఫిల్ షూటింగ్ కోచ్, తేజ సతీష్‌కుమర్ పాల్గొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ మండలాల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో మాట్లాడుతున్న దవులూరి

శీతాకాలం.. అప్రమత్తం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

శీతాకాలంలో ఉష్ణోగ్రతలో వచ్చే మార్పుల కారణంగా పలు రకాల అనారోగ్య రుగ్మతలు సంభవించే అవకాశం ఉన్నందున తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకో వాలని ఏఎన్ఎం నూకరత్నం సూచించారు. ఆంజనేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్య అవగా హన కార్యక్రమంలో ఆమె మాట్లా డారు. ఈ శీతాకాలంలో జ్వరం, దగ్గు, జలుబు వంటివి వేధిస్తాయని వాటికోసం యాంటీబయోటిక్ మందులను వాడరాదన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త రాజేశ్వరి, రాఘవరావు, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల లోపు చిన్నారుల వికాసానికి

నర్చరింగ్ నైబర్‌హుడ్ ఛాలెంజ్ ప్రోగ్రాం

- వచ్చే ఏడాదికి కల్లా 15ప్రాజెక్టులకు ప్రతిపాదన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఐదేళ్ళలోపు చిన్నారుల మానసిక, శారీరక,ఆరోగ్య వికాసమే లక్ష్యంగా వచ్చే ఏడాది 2023 డిసెంబర్ నాటికల్లా నర్చరింగ్ నైబర్‌హుడ్ ఛాలెంజ్ పేరిట 15 ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించినట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. స్థానిక జీఆర్‌టీ గ్రాండ్‌లో ఈ అంశంపై స్మార్ట్‌సిటీ, నగరపాలక సంస్థ, వరల్డ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్ తో పాటు వివిధ ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 63 నగరాలు నర్చరింగ్ నైబర్‌హుడ్ ఛాలెంజ్ ప్రోగ్రాంకు పోటీ పడగా ఫేజ్-1లో పది నగరాలను ఎంపిక చేశారన్నారు. వాటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్క కాకినాడ మాత్రమే గతంలో ఎంపికైందన్నారు. అందులో భాగంగా ఈట్‌స్ట్రీట్, ఆనంద భారతి, వివేకానంద పార్కులలో ఐదేళ్లలోపు చిన్నారుల వైపు నుంచి బయట ప్రపంచాన్ని చూసి అందుకు అనుగుణంగా అక్కడ విభిన్న రకాల క్రీడాపరికరాలు, వస్తువులను ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల అతి చిన్న వయస్సు లోనే పిల్లల్లో మేథస్సును పెంచడానికి దోహదపడతాయని చెప్పారు. ఫేజ్-2లో భాగంగా 2023 డిసెంబర్ చివరి నాటికి కొత్తగా మరో 15 ప్రాజెక్టులను ప్రతిపాదించామన్నారు. పార్కులు, గార్డెన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, యుపీహెచ్‌సీలు, జంక్షన్లను ఎంపిక చేసి అక్కడ కూడా ఇదే తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. దీనిపై స్టేక్ హోల్డర్స్‌తో సమావేశమై ఏ తరహా ప్రాజెక్టులు నిర్మించాలి? ఇందుకు అనువైన ప్రాంతాలు ఏమిటి? తదితర అంశాలపై సూచనలు, సలహాలు తీసుకున్నామన్నారు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా త్వరలోనే నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేయను న్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు, మహిళా శిశు సంక్షేమశాఖాధికారి ప్రవీణ, ఆల్ ఈజ్ వెల్ ప్రతినిధి కిషోర్, స్మార్ట్‌సిటీ ఎస్ఈ వెంకట్రావు, వివిధశాఖల ప్రతినిధులు హాజరయ్యారు.

బేవరేజెస్ డిపో వద్ద ధర్నా చేస్తున్న హమాలీలు, సిఐటియు నాయకులు

కూలి రేట్లు పెంచాలని హమాలీల ధర్నా

ప్రజాశక్తి - సామర్లకోట

ఎగుమతి కూలి రేట్లు పెంచాలని బేవరేజెస్ హమాలీ వర్కర్స్ సోమవారం స్థానిక డిపో వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.వీర అప్పారావు అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విప్పర్తి కొండలరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానాల వల్ల కార్మికులకు ఆదాయం తగ్గిపోయిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీలకు ఎగుమతి పనులను రాష్ట్ర ప్రభుత్వం 2020 సెప్టెంబర్‌లో సిగ్మా యాజమాన్యానికి కాంట్రాక్ట్ ఇచ్చిందన్నారు. 2021 నవంబర్ నుండి కొత్త కూలి రేట్లు అమలు చేయాల్సి ఉంది అయితే 13 నెలలుగా ఏపీ బీసీఎల్ అధికారులు సిగ్మా కంపెనీ యాజమాన్యం కాల యాపన చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. నిత్యవసర ధరలతో కార్మికుల బతుకులు రోజురోజుకు భారంగా తయారవుతున్నాయన్నారు. సిగ్మా యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎగుమతి కూలి రేట్ల సమస్యను పరిష్కరించుకుంటే డిసెంబర్ 10 నుండి సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు టి.నాగమణి, డివైఎఫ్ఐ కార్యదర్శి పవన్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాళం సత్యనారాయణ, నారపాటి వీరప్పారావు, ఉపాధ్యక్షులు బుర్రే ఆదినారాయణ, పప్పు సత్తిబాబు, వెన్నెల గోవింద్, నాళం తిరుమల రావు, నక్క ఈశ్వరవు, ఎ.అర్జున్, బర్రే శ్రీనివాసు, వీర అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక యుగకర్త గురజాడ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గురజాడ పూర్ణమ్మకథను చదివితే ఒకమహాకావ్యాన్ని చదివిన అనుభూతి కల్గుందని, గురజాడ రచనలన్నీ నష్టమైపోయి ఒక్కదేశ భక్తిగీతం మిగిలినా చాలు అతడు ప్రపంచకవులలో ఒక్కడుగా లెక్కించదగిన మహాకవి అని ఋజువు కావటానికి అని, సాహితీస్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు అన్నారు. కాకినాడ సాహితీస్రవంతి ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతి(నవంబరు-30) సందర్భంగా నవంబరు 27 ఆదివారం సాయంత్రం జరిగిన ఈసభకు సాహితీస్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీగనారా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా కన్యాశుల్కంనాటకం గురజాడ మహత్తర సృష్టి అనీ, ఆయన ఆధునిక యుగకర్త అన్నారు. అద్దెపల్లి ప్రభు గురజాడ రచించిన, దిద్దుబాటు, దేవుళ్ళారామీ పేరేమిటి?, మెటిల్డా, పెద్దమసీదు, సంస్కర్త హృదయం, అనే ఐదుకథల్నీ విశ్లేషిస్తూ వాటిలోని గురజాడ సంస్కరణా భిలాషను వివరించారు. దిద్దుబాటు కథలో వేశ్యాలోలుడైన భర్తకు బుద్ధి చెప్పి దారిలో పెట్టే భార్య కమలిని పాత్రను తీర్చినతీరు, గొప్పదన్నారు. సాహితీస్రవంతి సభ్యులు శ్రీ సలాది సాయి సత్య నారాయణ, వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. గనారా మాట్లాడుతూ గురజాడ కవిగా ఎదుగుతున్న రోజుల్లో అప్పటి సమాజంలో బాల్యవివాహాలు, కన్యాశుల్క దురాచారం, స్త్రీపునర్వివాహ వ్యతిరేకత, స్త్రీవిద్య ఊసే లేక పోవటం, వంటి సాంఘిక దురాచారాలు ఆనాటి సామాజాన్ని, ముఖ్యంగా స్త్రీలోకాన్ని అధోగతిపాలు చేస్తున్నాయని గురజాడ వీటన్నిటిపైనా అక్షర యుద్ధాన్ని ప్రకటించారన్నారు.

జిల్లా స్పందనకు 292 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాస్థాయి ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార స్పందన కార్యక్రమాన్ని సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, .జడ్‌పి సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ఈడీలు ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, డీఎస్ సునీత, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, డి.ఆర్.డి.ఎ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మిలతో కలిసి కాకినాడ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 292 విజ్ఞాపనలను స్వీకరించారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా ఆయన పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి డిఆర్‌ఒ కె.శ్రీధర్ రెడి, జడ్‌పి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, బీసీ, ఎస్‌సి కార్పొరేషన్ల ఈడీలు ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, డీఎస్ సునీత, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, నివాళులర్పించారు.

అర్జీలను పరిశీలిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

పోలీస్ స్పందనకు 65 అర్జీలు

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పోలీస్ స్పందనకు 65 అర్జీలు వచ్చాయని ఎస్‌పి ఎం రవీంద్రనాథ్ బాబు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కుర సాల కన్నబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి శ్రీనివాస్, డిఎస్‌పిలు ఎం అంబికా ప్రసాద్, ఎం వెంకటేశ్వర రావు, పి. మురళీకష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిఉచిత భోజన వసతి సౌకర్యాన్ని కల్పించారు. స్పందన కార్యక్రమం పూర్తయ్య సమయానికి మధ్యాహ్నం అవుతుండడంతో వచ్చే అర్జీదారులు ఆకలితో ఉండకుండా, అక్షయపాత్ర నుంచి ప్రత్యేకంగా భోజనం తీసుకువచ్చి అందజేస్తున్నామన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** స్పందనలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు అంశాలపై ఏడిసి నాగ నరసింహారావు కు వినతి పత్రాలు అందజేశారు. కోర్టు వివా దాలు, ఆర్థికపరమైన అంశాలు మినహా మిగిలిన అంశాలను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, నగరపాలక సంస్థ వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా వినతి పత్రాలు అందజేయవచ్చని ఏడిసి తెలిపారు.

కార్టూ'నిజం'



అప్పులు గిట్టడం లేదయ్యా..
భారాలు తప్పవు మరి.. ఏదొక రూపంలో...!!

సామాజిక ఉద్యమకారుడు పూలే

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మా జ్యోతి రావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా వ్యాప్తంగా ముఖ్య కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, సామాజిక ఉద్యమకారుడు అని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను కొనియాడుతూ పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాకినాడ స్థానిక జీజీహెచ్-మెక్లారిన్ స్కూల్ రోడ్డు కూడలిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపి గీత, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.మయూరి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ బీవీ రమణ, వివిధ శాఖల అధికారులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎస్‌పి ఎం రవీంద్రనాథ్ బాబు నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్‌పి రిజర్వ్ బి సత్యనారాయణ, ఎస్‌పి డి.ఎస్.పి అంబికాప్రసాద్, ఎస్‌డిపిఓ మురళీకష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు **కాకినాడరూరల్** సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వ ర్యంలో విశ్రాంత తహశీల్దార్ రేలంగి బాపిరాజు, అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ కుమార్ యాదవ్, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు, రాజా నివాళులర్పించారు. **పెద్దాపురం** యాసలపు సూర్యారావు భవనంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, నాయకులు డి క్రాంతి కుమార్,ఎస్ శ్రీనివాస్,మేడిశెట్టి ధర్మరాజు,గంగాధర్,వడ్డి సత్యనారాయణ, నీలం శ్రీను,మాగాపు నాగు, శ్రీకాంత్,గూనూరు వెంకటరమణ నివాళులర్పించారు. పెద్దాపురం శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, కాటమరాజు, వీరన్న, నాగమణి నివాళులర్పించారు. **తాళ్లరేవు:** ప్రజాసంఘాల భవనంలో టి ఈశ్వరరావు అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సభ లో ఎంపీపీ రాయుడు సునీత, మాజీ జడ్పీ చైర్మన్ దున్న జనార్దన్ రావు, వైకాపా రాష్ట్ర నాయకులు కుడిపూడి శివన్నా రాయణ ప్రజా సంఘాల నాయకులు నివాళులరిర్పచారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ గుత్తుల మల్లేశ్వర రావు అత్తిలి బాబురావు రాయుడు గంగాధర్, ఎలిపే నాగేశ్వరరావు, కాశి రవీంద్ర, బర్రె లక్ష్మీ నరసింహరాజు, పెట్ల సూర్యనారాయణరాజు, ఉంగరాల వెంకటేశ్వరరావు, వల్లు రాజబాబు, పోలే కుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.


తాళ్లరేవులో నాయకుల నివాళులు

కాకినాడలో పూలే విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎంపి గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి

గోదావరిలో తేలిన ప్లాస్టిక్ కాలు ... పోలీసులు బయటకు తీసిన కృత్రిమ కాలు

పోలవరం కాలువలో 'కాలు' కలకలం

ప్రజాశక్తి - గండేపల్లి

పోలవరం కాలువలో తెల్లవారుజామున ప్లాస్టిక్ కాలు హల్చల్ చేసింది. ఆదివారం సాయంత్రం గండేపల్లిలోని పోలవరం కాలువలో మనిషి పాదం కనిపించిందని గ్రామస్తుల సమాచారం మేరకు గండేపల్లి పోలీసులు చేరుకుని ఒక గజ ఈతగానిని కాలువలోకి దింపి తనిఖీ చేయగా మనదేహం కాదు ఒక ప్లాస్టిక్ కాల్ మాత్రమేనని నిర్ధారణ చేయగా గ్రామ ప్రజలు అవాక్కయ్యారు. ఈ విషయంపై ఎస్ఐ గణేష్ కుమార్ మాట్లాడుతూ నిజ నిర్ధారణలు తెలుసుకోకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవిధంగా సోషల్ మీడియాలో ఎటువంటి అసత్య ప్రచారాలకు తావివ్వొద్దని ఆయన గ్రామస్తులను కోరారు. ఏదైనా జరగరానిది జరిగితే వెంటనే తమకు సమాచారం ఇచ్చి సహకరించగలరని ఆయన ప్రజలను కోరారు. స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమణతోపాటు, కానిస్టేబుల్ సతీష్‌ల అవసరమైన తాళ్లు, సంబంధిత పరికరాలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి సహకరించారు వారిని ఎస్ఐ గణేష్‌కుమార్ అభినందించారు.

'ప్రత్తిపాడు సీటు బిసిలకు కేటాయించాలి'

ఏలేశ్వరం : రానున్న ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి టికెట్టు బీసీలకు కేటాయించాలని ఆ పార్టీ బీసీ, ఎస్సీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నేతలు మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక బీసీ జనాభా ఉన్నప్పటికీ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి అన్ని పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నాయన్నారు. 20 వేలకు పైగా ఓటింగ్ గలిగిన ఏలేశ్వరానికి చెందిన ప్రముఖ న్యాయవాది పైన సుభాష్ చంద్రబోస్‌కు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సతివాడ రాజేష్, చింతల పాండవులు, రాయుడు చిన్న, అప్పలరాజు తదితరులున్నారు.

జెఎన్‌టియుకె హాకీ టీమ్‌కు ఆదిత్య విద్యార్థి

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మైనింగ్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థి షేక్ అమన్‌షా జెఎన్‌టియుకె హాకీ టీమ్‌కు ఎంపిక అయినట్లు సంబంధిత అధికారుల నుండి ఉత్తర్వులు అందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అమన్‌షా డిసెంబర్ 11 నుంచి -16వ తేదీవరకు తిరు ఛూరు సౌత్ యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి షేక్ అమన్‌షాను అభినందిస్తూ రూ.5000 అందించి టోర్నమెంట్లో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విభాగాధిపతి సత్య జిత్ పరిడా, ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్.మురళీమోహన్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కాకినాడరూరల్ : స్థానిక రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల జతిన్ పుట్టినరోజు పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు, భోజన పొట్లాలు పంపిణీ చేశారు. అడబాల రామ్మోహన్ రావు, రవిశంకర్ పట్నాయక్, డాక్టర్ కుమార్ యాదవ్, అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, రేలంగి బాపిరాజు, రాజా పాల్గొన్నారు.

పింఛనుదారులు ఆందోళన పడొద్దు

ఉప్పలగుప్తం : వికలాంగ పింఛన్ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఎంపిడిఒ కెఎస్.గౌరీకుమారి సూచించారు. విలసవిల్లి సచివాలయంలో సోమవారం సర్పంచ్ సలాది ఉర్మిళాదేవి అధ్యక్షతన వికలాంగ పింఛను లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం వికలాంగ లబ్ధిదారుల సర్టిఫికెట్లు పరిశీలన జరుగుతుందన్నారు. వికలాంగ పింఛన్లు తొలగిస్తున్నారంటూ వస్తున్న వార్తలను నమ్మొద్దన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛను యథావిధిగా వస్తుందన్నారు. లబ్ధిదారుల సదరం సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుని పింఛను తొలగించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ పాల్గొన్నారు.

మున్సిపల్ షాపులకు వేలం

మండపేట : మండపేట పురపాలక సంఘ పరిధిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న షాపులకు సోమవారం వేలం నిర్వహించారు. 65 షాపులకు వేలం నిర్వహించారు. స్థానిక కెపి రోడ్డులోని వేగుళ్ల వీర్రాజు మున్సిపల్ మార్కెట్‌ను ఆనుకుని ఉన్న మున్సిపల్ షాపుల్లో 3వది రూ.29,100, ట్రావెల్స్ బంగ్లా వద్ద షాప్ రూ.8,200 వేలం ఖరారైంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్, ఆర్ఒ శాస్త్రి, ఆర్ఐ వంక ప్రభాకర్ చౌదరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ఆత్రేయపురం : మండలంలోని బొబ్బర్లంక బ్యారేజీ 70 గేటు వద్ద సోమవారం 30 ఏళ్లలోపు గుర్తుతెలియని మృతదేహం గోదావరి నదిలో బ్యారేజీ వద్ద స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సిహెచ్.సుధాకర్ అక్కడకి చేరుకుని మతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు.

ప్రమాదవశాత్తూ కాలువలో పడి వ్యక్తి మృతి

ఆత్రేయపురం : మండలంలోని లొల్ల కొత్త వంతెన సమీపంలో లొల్ల సైడ్ ఛానల్ పంట కాలువలో ప్రమాదవశాత్తు వ్యక్తి పడి మతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారందించిన వివరాలు ప్రకారం కొత్తపేటకు చెందిన చోడపనీడి దుర్గా వంశీ (30) వాడపల్లి దేవస్థానం పార్కింగ్ వద్ద పనిచేస్తున్నాడు సోమవారం మధ్యాహ్నం లొల్ల సైడ్ చానల్‌పై ఉన్న కాలినడక వంతెన గోడపై కూర్చుని ఫోన్ మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి పోయి మృతి చెందాడు. అతడికి భార్య, పాప, బాబు ఉన్నారు. మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తెలిపారు.

మోర్తలో ఫ్యామిలీ ఫిజీషియన్

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషాదేవి, 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం మోర్త సచివాలయం-2లో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎంఎల్‌హెచ్‌పి, కె.రోజా, ఎఎన్ఎం, సిహెచ్.జ్ఞానేశ్వరి, సూపర్‌వైజర్లు జి.వెంకటరాజు, కె.సుభాషిణి, పాల్గొన్నారు.

మండలి చైర్మన్‌కు కడియం నేతల సత్కారం

కడియం : రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోసేన్ రాజు పుట్టినరోజును పురస్కరించుకొని కడియం నాయకులు గజమాల, పూలకిరీటంతో ఘనంగా సత్కరించారు. సోమవారం భీమవరంలో మండలి చైర్మన్ నివాస గహంలో ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం మండల వైసిపి అధ్యక్షులు, జేగురుపాడు సర్పంచ్ వై.స్టాలిన్, రాష్ట్ర వైసిపి కార్యదర్శి గిరజాల బాబు, నాయకులు వారా రాము, ఆకుల సుధాకర్, పట్టా రాజేష్, సర్కార్ బాషా, కె.వెంకటేశ్వరరావు, బండారు శ్రీను, పూడి బ్రహ్మం, కవల వెంకన్న, ఓగిరాల రాజు ఉన్నారు.

శ్మశానం పనులు చేపట్టాలని ఫిర్యాదు

మండపేట : మండలంలోని కేశవరం గ్రామంలో దళితుల శ్మశాన వాటికలో పనులు చేపట్టాలని స్పందనలో పలువురు దళిత నాయకులు ఫిర్యాదు చేశారు. వాటర్ ట్యాంక్, పైపు లైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరైనా అధికారులు మాత్రం పనులు ప్రారంభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో దళిత నాయకులు చంద్రమళ్ల పోతురాజు, ఎడ్ల రవి, చంద్రమళ్ళ లాజరు, ప్రసాద్, శెట్టి శ్రీను, రాజ్ కుమార్, కొక్కిరి కామేశ్వరరావు, సమ్మతం సుబ్బారావు, పినిపే సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

ఆత్మీయ కలయిక విజయవంతం

ఉప్పలగుప్తం : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న అమలాపురంలో నిర్వహించిన అంబేద్కరీయుల ఆత్మీయ కలయికకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారని జిల్లా సాధన సమితి మండల కన్వీనర్ కుంచే బాబులు తెలిపారు. ఉప్పలగుప్తంలో సోమవారం సాధన సమితి నాయకులు సమావేశమై జయప్రదానికి కృషి చేసిన వారిక కృతజ్ఞతలు తెలిపారు

బాల మందిరం సేవల విస్తరణకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-సామర్లకోటరూరల్

బాలల సర్వతోముఖ వికాసానికి కృషిచేసే బాలమందిరం వంటి సంస్థ సేవలు విస్తరించాలని, అందుకు తమ ప్రోత్సాహం తప్పక వుంటుందని డిఇఒ దాట్ల సుభద్ర అన్నారు. మండలం మాధవ పట్నం జమునా నగర్ కాలనీలో అంగరలక్ష్మికాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బాలమందిరం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిశెట్టి బుజ్జి అధ్యక్షతన జరిగిన సభలో 'విద్యార్థులు-సర్వతోముఖ వికాసం' పుస్తకాన్ని ముఖ్య అతిథిగా డిఇఒ దాట్ల సుభద్ర ఆవిష్కరించారు. సిహెచ్ సాల్మన్ రాజు రాసిన ఈ ప్రస్తకాన్ని యు.టి.ఎఫ్. రాష్ట్ర నాయకులు జి ప్రభాకరవర్మ సమీక్షించారు.

వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న డిఇఒ సుభద్ర

ఎంఇఒ వై శివరామకష్ణయ్య మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ పాఠశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు, బాల మందిరం ఆధ్వర్యంలో పిల్లల మాసపత్రిక 'చిట్టి ఊహలు' పత్రికను డి.ఇ.ఒసుభద్ర ఆవిష్కరించారు. పత్రిక ప్రచురణకు సహకారం అందిస్తున్న ట్రస్ట్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్రాంత ఇంజినీర్ సానా నాగేశ్వరరావు మాట్లాడుతూ బాల మందిరం చేస్తున్న సేవలను జిల్లా వ్యాపితంగా విస్తరించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ వార్డు సభ్యులు తోలుం లోవ రాజు, జె శ్రీనివాసరావు, జన విజ్ఞానవేదిక జిల్లా నాయకులు వర్మ, ట్రస్ట్ సభ్యులు సంపర అనంత సత్యనారాయణ, సంపర వేణు గోపాల సింగు బాబు, సీతారామలక్ష్మి, సంపర పద్మ, చక్రవర్తుల శేషు, ఏజు కొండలు, గణపతిరావు, వెంకటరమణమ్మ, బాల మందిరం అధ్యక్షులు అంగర గోపాల కృష్ణ, కృష్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు డిఇఒ సుభద్ర తదితరులు బహుమతులు పంపిణీ చేపట్టారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందేశాత్మకంగా, వినోదాత్మకంగా అందరిని ఆకట్టుకున్నాయి.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

గండేపల్లి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లగల్ల దొరబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభను ఉద్దేశించి ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడారు. తొలుత ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు సభ్యులు తమ సమస్యలను తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి రాని అధికా రులకు సోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంఎల్ఎ చంటిబాబు ఎంపీడీవో రామన్‌కు ఆదేశించారు. సమావేశంలో జడ్‌పిటిసి పరిమి లక్ష్మీ మంగతాయారు బాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, కందుల చిట్టిబాబు, తహశీల్దార్ చిన్నారావు, ఏపీవో గంగాభవాని, మల్లేపల్లి ఎంపీటీసీ-2 సభ్యురాలు బత్తుల వరలక్ష్మి, పాల్గొన్నారు.

వాకతిప్పలో విదేశీయుల పర్యటన

యు.కొత్తపల్లి : రోమేనియా దేశానికి చెం దిన కుటుంబ సభ్యులు విదేశాలు పర్యటన చేస్తు న్నారు. దీనిలో భాగంగా సోమవారం కొత్తపల్లి మం డలం వాకతిప్ప గ్రామంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద విదేశాలకు చెందిన వ్యక్తి మండలంలో పర్యటించారు. రొమేనియా దేశానికి చెందిన పీటర్‌ను ప్రజాశక్తి పలుక ˆరించగా రొమేనియా దేశం నుంచి వచ్చామని. ప్రస్తు తానికి బయలుదేరినప్పుడు నుండి 20 వేల కిలోమీటర్లు పర్యటించినట్టు తెలిపారు. ఇటలీ, పాకిస్తాన్‌లలో నెల రోజులు ఉన్నామని తెలిపారు. అనంతరం. ఇండియా పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. 9 నెలలుగా జర్నీ చేస్తున్నామని, ప్రస్తుతం కలకత్తా వెళ్లి నేపాల్ వరకు ప్రయాణం చేస్తామని తెలిపారు. భార్య కోరిక మేరకు ఇండియాలో తిరుగుతున్నాం.తమ కుమార్తె స్కూల్ వయసు వచ్చేసరికి ప్రపంచ దేశాలు చుట్టేయాలి అదే మా నిర్ణయం అని తెలిపారు. ఇండియాలో మేము ప్రయాణం చేసినప్పటి నుండి చేలు ఊడ్పులు ఊడ్చి, కోతలు కోసే వరకు తిరిగాం. రైతులు బాగకష్టపడుతున్నారని, స్కూలు విద్యార్థులను వారి తల్లిదండ్రులు వాహనాలపై స్కూలుకు తీసుకువెళత్తుంటే తమకు ఎంతో ఆనందం కలిగిందని తమ అనుభవాలను పంచుకున్నారు. కాగా వాళ్లు వచ్చిన వాహనం లెఫ్ట్ సైడ్ స్టీరింగ్ ఉండగా వాహనంలో బాత్‌రూమ్ నుండి బెడ్ రూమ్, కిచెన్ సకల సదుపాయాలు వాహనంలో ఉన్నాయి. చెలికాని ఫిల్లింగ్ స్టేషన్లో బంకులో నిన్నటి నుంచి ఇప్పటివరకు రెస్ట్ తీసు కున్నారు.బంకు యాజమాని చెలికాని జగదీష్‌ని తమ కుటుంబాన్ని ఆదరించినందుకు పీటర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అయినవిల్లిలో ఎంఎల్ఎ చినరాజప్ప పూజలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప సోమవారం అయినవిల్లి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి తొలుత కార్యనిర్వహణాధికారి స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం అందించి, శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు. వీరి వెంట ఆలయ మాజీ చైర్మన్ రావిపాటి సుబ్బరాజు, గంగుమళ్ల శ్రీనివాస్ తెలుగు యువత నాయకులు అక్కిశెట్టి గౌతమ్, రుద్రాక్షుల ప్రసాద్ ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డిఇఒ సుభద్ర

కౌశల్ పోటీల్లో జెఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దాపురం

కౌశల్ జిల్లా స్థాయి ప్రతిభ పోటీల్లో భాగంగా ఈనెల 28న జరిగిన క్విజ్ పోటీలో స్థానిక జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు తతీయ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు శ్రీశైలపు మణికాంత్, ఎస్ కె కరిష్మా, సిహెచ్ పవన్‌లు డిఇఒ డి సుభద్ర రూ.4,500 నగదు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులను సోమవారం హెచ్ఎం కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు జీవివి సత్యనారాయణ, త్రిమూర్తులు, నూకరాజు, వి. రమణ, జి.నాగమణి, సుజాత, డ్రాయింగ్ టీచర్ భాస్కర్ మూర్తి లు అభినందించారు.

పెద్దాపురం ఎస్ఐగా శివకుమార్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఐగా శివకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ ఎస్‌పి కార్యాలయంలో క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న శివకుమార్ పెద్దాపురం ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన రావూరి మురళీమోహన్ కాకినాడ విఆర్ కు వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ శివకుమార్ సిఐ షేక్ అబ్దుల్ నబీని, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇళ్ల స్థలాల పంపిణీ కార్యాక్రమంలో సర్పంచ్ వేముల సత్యవేణి

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - కోటనందూరు

కేపీ మల్లవరంలో సోమవారం సర్పంచ్ వేముల సత్యవేణి రాజ బాబు 253మంది వైఎస్సార్ గృహ లబ్ధిదారులకు పట్టాలు, స్థలాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ నవరత్నాల్లో ప్రభుత్వం చేర్చిన ప్రతి హామీలను నెరవేర్చినట్టు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా పార్టీలకతీతంగా జగన్ పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ కపానందం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

3 నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే ఎన్నికల్లో పెద్దాపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నానని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు.సోమవారం స్థానిక పాశీల వారి వీధిలోని వెలమ కమ్యూనిటీ భవనంలో జరిగిన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే అంశంపై జరిగిన శిక్షణా తరగతులలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3 వ తేదీ నుండి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి),పెద్దాపురం టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రంది సత్యనారాయణ,తూతిక రాజు, కాకినాడ రామారావు, తాళబత్తుల సాయి, మొయిళ్ళ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

2 నుంచి ప్రజల్లోకి : అనంతలక్ష్మి దంపతులు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

డిసెంబరు 2నుండి పూర్తి స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. సోమవారం వలసపాకలలో వారి స్వగహంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎలక్షన్ ఎప్పుడైనా రావచ్చని పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు కార్యకర్తలను కలుపు కుంటూ ముందుకు సాగుతామన్నారు. ఈ నెల 30న నేమం గ్రామం శివాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో వాసిరెడ్డి యేసుదాస్ కష్ణ మోహన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయానికి తూర్పున వెలసిన సోమేశ్వర స్వామి ఆలయం కేశవ స్వామి ఆల యాలకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని సోమవారం కోలంక గ్రామానికి చెందిన క్షత్రియ పరిషత్ సభ్యులు దంతు లూరి సుబ్రహ్మణ్యేశ్వర రాజు, దాట్ల ఆనంద్ దంతులూరి రాజేష్ తదితరులు కోరారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ సుమారు ఆరు సంవత్స రాలుగా ధర్మకర్తల మండలి లేకపోవడంతో అభివద్ధి లేక ఆలయ నిధులు నీరుగారి పోతున్నా యన్నారు. రెండు ఆలయాలకు భూమి శిస్తు ద్వారా రూ. నాలుగు లక్షలు వస్తున్నప్పటికీ నిధులు ఏమైపోతున్నా యని వారు ప్రశ్నించారు సుదూర ప్రాంతాల నుండి ఈ శైవ క్షేత్రానికి వచ్చే యాత్రికులు కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.

శిశు గృహకు చిన్నారి అప్పగింత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అమలాపురంలో ఈ నెల 25న గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసిన 5 రోజుల ఆడ శిశువును కాకినాడ శిశు గృహకు తరలించినట్టు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ పీడీ కె.ప్రవీణ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో ఈ నెల 25న వదిలి వేసిన 5 రోజుల ఆడ శిశువును స్థానికులు గమనించి పోలీస్ వారికి తెలియజేయగా స్థానిక ఐసీడీఎస్ పీడీ, సిబ్బంది, స్థానిక టౌన్ పోలీసులు పాపను రక్షించి, అమలా పురం జనరల్ హాస్పిటల్‌లో వైద్య పరిక్షలు నిర్వహించారు. శిశువు ఆరోగ్యంగా ఉండటంతో రాజమహేంద్ర వరం జిల్లా బాలల సక్షేమ సమితి, అనుమతితో శిశువును స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహకు అప్పగించినట్టు తెలిపారు. ఈ శిశువుకు సంబంధించిన తల్లి దండ్రులు గాని, రక్తసంబంధికులు గాని ప్రకటన వెలువడిన 30 రోజులలో తగిన ఆధారాలతో కాకినాడ జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థలో సంప్రదించ గలరని కోరారు. తల్లిదండ్రులు లేదా రక్త సంబంధికులు ఎవరు రాని పక్షంలో ఈ శిశువును చట్టబద్ధంగా దత్తత ఇవ్వనున్నట్టు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెంలో ఆదివారం అదే గ్రామానికి చెందిన నర్గాన్ని సత్యనారాయణ(50) వ్యవ సాయ పని చేసుకుంటూ పాలు అమ్ము కుంటూ జీవిస్తున్నాడు. ఆదివారం అతడు పాలు పోసి ఇంటికి వస్తుండగా తన మోటార్ సైకిల్‌కు ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి అతివేగంగా మోటార్ సైకిల్‌తో ఢీకొనడంతో సత్యనారా యణకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆటోలోనిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తర లించారు. కాగా సత్యనారాయణ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య అచ్యుతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఎస్ఐ సిహెచ్‌వి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

చిన్నయ గుడెం గ్రామానికి చెందిన శ్రీటాలెంట్ విద్యా నికేతన్ స్కూల్ యజమాని పరిమి రాంబాబు(48) ఆదివారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మతి చెందినట్టు వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, శవ పంచనామా అనం తరం మతదేహాన్ని బంధువులకు అప్ప జెప్పామని ఎస్ఐ శ్రీహరిరావు చెప్పారు.

పేకాట ఆడుతున్న 8 మంది అరెస్ట్

- ఐదు బైకులు రూ.60 వేలు స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

దుగ్గుదురు కాజులూరు మధ్య అంద్రంగి డ్రైన్ గట్టు వద్ద పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని సమాచారంతో కాకినాడకు చెందిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని, ఐదు బైకులు, 60 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సు నమోదు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగియుండాలని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు కొమ్మూరి శ్రీనివాస్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో కాన్ఫడరేషన్ అఫ్ ఎపి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం వెంకటేశ్వరా రావు మెరిట్ ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పవన్ చైతన్య ఉపా ధ్యాయులు సూర్య భాస్కర్‌రావు, జయశ్రీ, మంగతాయారు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-తాళ్లపూడి

బ్యాంకింగ్ రంగం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార బ్యాంక్ ఎజిఎం రమేష్ అన్నారు. జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని తాళ్లపూడి ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ పోలీస్ వ్యవసాయం వంటి వివిధ శాఖలకు చెందిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎఫ్ఎల్‌సి విభాగానికి చెందిన వర్మ మాట్లాడుతూ ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ రుచిత ఎస్ఐ ప్రసాద్, డిసిసిబి మేనేజర్ ఎవిఎస్.మూర్తి, సూపర్‌వైజర్ అంజలి, బ్రాంచ్ పరిధిలోని వివిధ సొసైటీల అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు, కొలుకుల అబ్బులు, సుంకర అంజిబాబు, ఎ.సాయిబాబు, ఎం.ధర్మరాజు ఆయా సొసైటీల కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

సీతానగరం : క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని బలపర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నట్టు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి తెలిపారు. పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రఘుదేవపురంలో నిర్వహించిన సమావేశంలో దళిత నాయకులు మద్దాల యేసుపాదం ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని గ్రామాల్లో ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి జన సైనికుడు పార్టీ గెలుపుకు పాటు పడాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఏ విధంగానూ న్యాయం జరగలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పెంచిన ధరలు సామాన్యులకు గుదిబండలా ఉన్నాయన్నారు.

జ్యోతుల నవీన్ పాదయాత్ర ముగింపు

ప్రజాశక్తి - గోకవరం

మల్లవరంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముగింపు పాదయాత్ర 10వ రోజుకు చేరింది. ఈ పాదయాత్ర మల్లవరం శివరామపట్నంలో ముగింపునకు చేరింది. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో జ్యోతుల నెహ్రూ ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని రూ.132 కోట్లతో మంజూరు చేయించి శంకుస్థాపన చేయించారని గుర్తు చేశారు. మల్లవరం, గోవిందపురం, మొల్లేరు ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో పనులు ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. లేదంటే ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పారు. మల్లవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత జ్యోతుల నెహ్రూకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగరౌతు రామకృష్ణ, అడపా భరత్, కన్నబాబు, ఉంగరాల రాము, ఇదుడుల లక్ష్మీ అర్జునరావు, మరిచే అరుణ, అప్పారావు, సత్యం, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

ముగింపు యాత్రలో జ్యోతుల నవీన్ కుమార్

రైతులకు పంట రుణాల సబ్సిడీ చెక్కులు

ప్రజాశక్తి-గోపాలపురం

నియోజకవర్గంలో సున్నా వడ్డీ పంట రుణాలకు సంబంధించిన రాయితీ చెక్కును ఎంఎల్ఎ తలారి వెంకట్రావు సోమవారం విడుదల చేశారు. రబీ, ఖరీఫ్‌లో రూ.లక్షలోపు పంట రుణాలు బ్యాంకుల ద్వారా తీసుకొని సకాలంలో తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ కింద గోపాలపురంలో 4,881 మంది రైతులకు రూ.కోటి 23 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఎఒ బి.రాజారావు, విజయ్ కుమార్, కె.కమల్ రాజు, ఎడిరమేష్ పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

మీడియా కో ఆర్డినేటర్‌గా రాజు

గోకవరం : టిడిపి మండల మీడియా కో ఆర్డినేటర్‌గా కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన కొంగారపు రాజు నియమితులయ్యారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు ఎత్తిచూపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

నేడు జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని సుబ్రమణ్య స్వామి దేవాలయాలు షష్టి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో వేదికలను అలంకరించారు. సోమవారం రాత్రి ఘనంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండ్రాజవరం జనసేన ఆధ్వర్యంలో మంగళ వారం ఆలయం వద్ద, డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉండ్రాజవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో దైవదర్శనానికి హాజరయ్యే వారందరికీ అన్న ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు
O.S. No. 1168/2021
Between:
నేమాని కృష్ణ రాజశేఖర్ వగైరాలు
...వాదులు / ప్లయింటిఫ్స్
మరియు
పైడా సుబ్రహ్మణ్య జగన్నాధ సత్య ప్రసాద్
...ప్రతివాదులు / డిఫెండెంట్స్
D_3 : **పైడా విశ్వనాథ్ కుమార్**
S/o. (లేటు) శ్రీరామకృష్ణ మూర్తి
H.No. 1-14-15, శ్రీరామ్ నగర్, కాకినాడ.
D_4 : **మారేమల్లా రూప,** W/o. అశోక్ కుమార్
D/o. (లేటు) శ్రీరామకృష్ణ మూర్తి
H.No. 3/5, అరుండల్‌పేట, గుంటూరు
D_5 : **పైడా సత్తిరాజు,** S/o.(లేటు) పైడా నూకరాజు
డో.నెం. 5-193, రవీంద్రనగర్,
తూరంగి, కాకినాడ రూరల్
పై నెంబరు దావాలో మీరు 3, 4 మరియు 5వ ప్రతివాదులు అయివున్నారు. మీకు శ్రీ కోర్టు ద్వారా పై నెంబరు దావాలో ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది. 13-12-2022 తేదీనకు** వాయిదా అయి ఉన్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు 3, 4 మరియు 5 వార్లు మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

YELESWARAM NAGAR PANCHAYAT
e-Procurement Notice
Online tenders are invited for ROC. No. 16/2019/E1, Dt.28-11-2022 (14th FC-2 Works) Estimate amount of Rs.200.00 Lakhs. Last date of receipt of tenders on or before Dt.05-12-2022 up to 5:30 P.M. further details can be seen at www.tender.apeprocurement.gov.in
Contact Number: 96520 65430, 96520 65431.
Sd/- **COMMISSIONER**
Yeleswaram Nagar Panchayat

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 104/2021
మరియు ఐ.ఎ.నెం. 165/2021
బిట్వీన్:
అంగర శ్రీకాంత్, తండ్రి: సత్యనారాయణ, డో.నెం. 26-31-18/సి5/1, ఎ.పి.అగ్రహారం, గుంటూరు. ...వాది
మరియు
అంగర వరలక్ష్మి వగైరా ...ప్రతివాదులు
2వ ప్రతివాది: అంగర చందూకుమార్, తండ్రి: సత్యనారాయణ, డో.నెం. 2-152, కొత్తూరు, పటవల, తాళ్ళరేవు మండలం.
3వ ప్రతివాది: అద్దాల కవిత, భర్త: నాగేశ్వరరావు, డో.నెం. 2-34, గౌతు వారి వీధి, పిఠాపురం.
పైనెంబరు వాది చేసిన పంపకం దావాలో పై 2,3 ప్రతివాదులకు నోటీసులు అమలు జరుగుటకు **ది.27-12-2022కి వాయిదా కలదు. కావున ఆ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లక పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి అభ్యంతరములు తెలియ పరుచవలెను.** లేని ఎడల పరోక్షమందు తీర్మానించబడును.
సత్తి గంగాదేవి
వాది తరపు అడ్వకేట్,
కాకినాడ. సెల్: 99592 44229

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: ఆలమూరు
ఓ.ఎస్.నెం. 191/2018
బిట్వీన్:
కొవ్వూరి సత్తిరాజు రెడ్డి ...వాది
అండ్
వెన్నా శ్రీను, తండ్రి: చంద్రరావు, 39 సం॥లు, వ్యాపారం, డో.నెం.3-41, మహారాణి బ్యాంకు పైన, దుళ్ళపూడి వారి వీధి, సర్పవరం కాకినాడ-5.
...ప్రతివాది
పైనెంబరు దావా గ్రంధములో ప్రతివాది అయి మీకు పై శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున పైశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.05-12-2022 సం॥రం తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
పెనుమర్తి వెంకట రావు
అడ్వకేట్ నోటరీ,
బురుగుంట ట్యాంక్ వద్ద, మండపేట.
సెల్: 91331 01331